రాగం :

తాళం :

రచన : శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు

సంగీతం :

గానం :

# 6. చక్కెర కలిపిన తియ్యని కమ్మని తోడు పెరుగు

ప॥ చక్కెర కలిపిన తియ్యని కమ్మని తోడు పెరుగు తెలుగు
చక్కని పలుకుల సొగసుల నడకల హంసహొయలు బెళకు
నన్నయ తిక్కన ఎర్రన పితికిన ఆవుపాల పొదుగు
చదువుల తల్లికి సుమధుర శైలికి పుట్టినిల్లు తెలుగు ॥చక్కెర॥

చ॥1 హిమగిరి జలనిధి సొబగుల అమరిన తెలుగు వెలుగు తెలుగు
గణయతిప్రాసల రసధ్వని శాఖల కవితలల్లె బులుగు
నవనవ పథమున కవితారథమున సాగిపోవు నెలవు
అలవోకగా అష్టావధానములు సేయు కవుల కొలువు ॥చక్కెర॥

చ॥2 మన అక్షరాలతీరు మల్లెపొదు కుదురు
మన భాష పాల కడలి భావం మధుమురళీ
అజంత పదమున అలంకృతం మన భాషామృత జనితం
భారత భాషా భారతి నుదుటన దిద్దుకొన్న తిలకం ॥చక్కెర॥

చ॥3 అల్లసాని అల్లికల జిగిబిగిని అమృత ధార తెలుగు
శ్రీనాథుని కవితా సుధలను అమర గంగ బరువు
రాయని కల్పనలో రామకృష్ణుని శిల్పములో రస ధారయై
ధ్రువతారయై మన దేశదేశముల లెస్సయై వేద భాషతో
చెలిమి చేసి పర దేశ దేశములు వాసికెక్కినది ॥చక్కెర॥